News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :295 | ఖమ్మం | గురువారం, నవంబర్ 26, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



భారత్ అభివృద్ధి చెందడం ప్రపంచ శక్తులకు ఇష్టం లేదు

- ఆధిపత్యం చెలాయించడమే అగ్రరాజ్యాల లక్ష్యం..
- భారత్ మాత్రం శత్రు దేశాలకు సైతం సాయం చేస్తుంది..
- బలహీనులను కాపాడటమే నిజమైన శక్తి.. యువత అబద్ధాలను ద్వేషిస్తోంది!
- ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భగవత్

రైతులకు అండగా పౌల్ట్రీ రంగం

- పౌల్ట్రీ పరిశ్రమకు సింగిల్ విండో అనుమతులు
- 48 గంటల్లో దాణా సమస్య పరిష్కారం: సీఎం రేవంత్‌రెడ్డి
- పౌల్ట్రీని ప్రాధాన్య రంగంగా గుర్తిస్తాం..
- మొక్కజొన్న, సోయాబీన్ నిల్వలను నేరుగా రైతులకు అందించేలా చర్యలు..
- ఫ్యూచర్ సిటీలో కన్వెన్షన్ సెంటర్‌కు స్థలం కేటాయిస్తాం



హైదరాబాద్

పౌల్ట్రీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. పౌల్ట్రీ ఫారాల ఏర్పాటుకు అనుమతులు త్వరగా మంజూరు చేసేలా సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెడతామని ప్రకటించారు. దాణా కొరత సమస్యకు 48 గంటల్లో పరిష్కారం చూపాలని సంబంధిత మంత్రులను ఆదేశించినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో జరుగుతున్న 'పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో-2026'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎల్‌నినో నేపథ్యంలో పౌల్ట్రీ పరిశ్రమ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం అన్నారు. రెండేళ్లకు సరిపడా ఆహార ధాన్యాల నిల్వలు ప్రభుత్వం వద్ద ఉన్నాయని తెలిపారు. మొక్కజొన్న, సోయాబీన్ నిల్వలను మధ్యవర్తుల ద్వారా కాకుండా నేరుగా - మిగతా3లో



రోడ్డు భద్రతకు భారీ నిధులు

- రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాకు రూ.కోటి..
- తెలంగాణలో రూ.29 కోట్ల నిధులు విడుదల!
- బ్లాక్‌స్పాట్ల సరిదిద్దడం, ట్రాఫిక్ పోలీసులకు ఆధునిక పరికరాల కొనుగోలుకు ప్రాధాన్యం..
- 75 శాతం నిధులు ఖర్చు చేస్తేనే తదుపరి కేటాయింపులు

హైదరాబాద్

రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించి, రహదారి భద్రతను బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రోడ్డు భద్రతా నిధి నుంచి 29 జిల్లాలకు ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున మొత్తం రూ.29 కోట్లు కేటాయించింది. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని జిల్లా రోడ్డు భద్రతా కమిటీల - మిగతా3లో



ట్రంప్ సర్కారు కొత్త వడ్డింపులు..

- భారత్ పై 17 శాతం అదనపు టారిఫ్!
- భారత ఉత్పత్తులపై 17 శాతం అదనపు సుంకాల ప్రతిపాదన
- వాణిజ్య ఒప్పందం కుదరకపోతే 25 శాతం వరకు పెరిగే అవకాశం
- చైనా ఈయూ సహా మొత్తం 14 దేశాలపై యూఎస్ ట్రేడ్ పన్నుల భారం

ఆస్ట్రేలియా ఎన్నికల బరిలో హైదరాబాద్ మహిళ లక్ష్మి

- హైదరాబాద్‌లో పాఠశాల విద్య పూర్తి.. ఢిల్లీలో ఎంబీబీఎస్ చదివిన లక్ష్మి లంకల
- కర్ణాటకకు చెందిన మల్లేశ్‌తో వివాహం
- సిడెన్‌హామ్ స్థానం నుంచి 'ది రిపబ్లికన్' పార్టీ అభ్యర్థిగా
- నవంబర్ 28న జరగనున్న విక్టోరియా ఎన్నికలు
- ప్రజా భద్రత రవాణా విద్య వైద్యం ప్రధాన అజెండాగా ప్రచారం



నాలుగు రంగాలకు కొత్త ఊతం

- మోదీ కేబినెట్ కీలక నిర్ణయాలు..
- రూ.19,934 కోట్లతో ఐదు భారీ ప్రాజెక్టులకు ఆమోదం!
- దేశీయ తయారీ రంగానికి రూ.11 వేల కోట్లు..
- కామరాజర్ పోర్టు, అస్సాం విమానాశ్రయానికి గ్రీన్‌సిగ్నల్!





ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ సమరశంఖం

- దేశవ్యాప్తంగా 'సంవిధాన్ రక్షా మార్చ్'!
- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రేపు అన్ని రాష్ట్రాల్లో నిరసన ర్యాలీలు
- లక్నో మార్చ్‌లో ఖర్గే, రాహుల్ గాంధీ..
- ఎస్ఐఆర్, ఓటర్ల జాబితాలో అక్రమాలపై కాంగ్రెస్ పోరుబాట!

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా విడుదల

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల..
- రెండు నియోజకవర్గాల్లో 11.89 లక్షల మంది!
- డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లకు అవకాశం..
- డిసెంబరు 30న తుది జాబితా.. కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు ఫారం-18



హైదరాబాద్

తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించిన ఓటర్ల ముసాయిదా జాబితాను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి విడుదల చేశారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 11,89,191 మంది ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో చోటుచేసుకున్నాయి. జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను నవంబరు 25 నుంచి డిసెంబరు 10 వరకు స్వీకరించనున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం డిసెంబరు 30న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి మొత్తం 5,99,419 - మిగతా3లో



రాహుల్‌గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట

- హైకోర్టు ఆదేశాలు రద్దు!
- ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై కీలక తీర్పు..
- సీబీఐ, ఈడీ విచారణకు సంబంధించిన ఆదేశాలు పక్కనపెట్టిన సర్వోన్నత న్యాయస్థానం..
- తాజా విచారణకు అలహాబాద్ హైకోర్టుకు ఆదేశం!

పిల్లల భవిష్యత్తుతో చెలగాటం

- డ్రగ్స్ పేరుతో పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్న దేశద్రోహులు!
- యువతను మత్తుకు బానిసలుగా మార్చే కుట్రలను అడ్డుకోవాలి
- 2029 నాటికి డ్రగ్స్ రహిత భారత్ లక్ష్యం
- హైదరాబాద్‌లో కిషన్‌రెడ్డి మూడు రోజుల పాదయాత్ర
- అంబర్‌పేట నుంచి ముషీరాబాద్‌కు సాగిన తొలి రోజు యాత్ర.. వెంకటేశ్, దత్తాత్రేయ, లక్ష్మణ్ సంఘీభావం



హైదరాబాద్

డ్రగ్స్ పేరుతో దేశద్రోహులు మన పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ జి. కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యువతను మాదకద్రవ్యాలకు బానిసలుగా మార్చి కుటుంబాలకు, సమాజానికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు. దేశ భవిష్యత్తుగా భావించే యువతను ఈ మహమ్మారి నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణమే లక్ష్యంగా హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న 'హైదరాబాద్ వాక్ ఫర్ నషా ముక్త్ భారత్' పాదయాత్రను బుధవారం అంబర్‌పేటలో ప్రారంభించారు. అంబర్‌పేటలోని మహంకాళి ఆలయం వద్ద ప్రత్యేక

పిల్లల భవిష్యత్తుతో చెలగాటం

-మొదటిపేజీ తరువాయి

చుట్టారు. సినీ నటుడు విక్టరీ వెంకటేశ్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, యువత, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో యాత్రలో భాగస్వాములయ్యారు.

పిల్లల భవిష్యత్తుతో చెలగాటం

తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి పిల్లలను పెంచి పెద్ద చేస్తుంటే, దేశద్రోహులు వారిని డ్రగ్స్ వినియోగంలోకి దించి సమాజానికి దూరం చేస్తున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. యువతను మత్తుకు బానిసలుగా మార్చే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా నషా ముక్త్ భారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, రాజకీయ పార్టీలు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

యువతే లక్ష్యంగా డ్రగ్స్ కుట్రలు

భారత్‌ను విచ్ఛిన్నం చేయాలని శత్రుదేశాలు కుట్రలు పన్నుతున్నాయని ఎంపీ కె. లక్ష్మణ్ ఆరోపించారు. దేశ యువత, విద్యార్థుల శక్తిని డ్రగ్స్ రూపంలో దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత దేశ నిర్మాణం కోసం ప్రధాని మోదీ చేపట్టిన సంకల్పానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరారు.

ముందుగా డ్రగ్స్ రహిత తెలంగాణ కావాలి

యువతను డ్రగ్స్ సమస్య తీవ్రంగా వేధిస్తోందని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విదేశీ శక్తులు మత కల్లోలాలు సృష్టించడంతో పాటు యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలంటే ముందుగా తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.



డ్రగ్స్‌పై పోరాటంలో సినీ ప్రముఖులు

ఈ ఉద్యమానికి సినీ నటుడు వెంకటేశ్ సంఘీభావం ప్రకటించారు. డ్రగ్స్ ప్రమాదాల నుంచి పిల్లలను, దేశ యువతను కాపాడుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. 2029 నాటికి డ్రగ్స్ రహిత దేశంగా భారత్‌ను తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలిచి డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు.

నటుడు నిఖిల్ మాట్లాడుతూ ఆర్ట్స్ కాలేజీ వంటి చారిత్రక ప్రదేశం నుంచి యువతకు సందేశం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. డ్రగ్స్‌తో పాటు సిగరెట్లు వంటి వ్యసనాలకు కూడా దూరంగా ఉండాలని సూచించారు. నటి పాయల్ రాజ్‌పుత్ సైతం పాదయాత్రలో పాల్గొని డ్రగ్స్ రహిత భారత్ కోసం అందరూ కృషి చేయాలని కోరారు.

మూడు రోజుల పాటు అవగాహన యాత్ర

హైదరాబాద్‌ను డ్రగ్స్ రహిత నగరంగా, దేశాన్ని మత్తు పదార్థాల రహితంగా మార్చాలనే లక్ష్యంతో నవంబర్ 25 నుంచి 27 వరకు ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నారు. తొలి రోజు అంబర్‌పేట మహంకాళి ఆలయం నుంచి ప్రారంభమైన యాత్ర ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ మీదుగా ముషీరాబాద్ వరకు కొనసాగింది. రెండో రోజు, మూడో రోజు కూడా నగరంలోని వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంబర్‌పేట నుంచి జూబ్లీహిల్స్ వరకు ఈ ఉద్యమాన్ని విస్తరించనున్నారు.

సామాజిక ఉద్యమంగా మారాలి

డ్రగ్స్ వ్యతిరేక పోరాటం కేవలం ప్రభుత్వాలు, పోలీసులకే పరిమితం కాకూడదు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై శ్రద్ధ వహించడం, విద్యాసంస్థలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం అవసరం. మాదకద్రవ్యాల సరఫరా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వ్యసనానికి గురైన వారికి చికిత్స, పునరావాసం కల్పించాలి. అప్పుడే ఆరోగ్యకరమైన యువతతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది.

రోడ్డు భద్రతకు భారీ నిధులు..

-మొదటిపేజీ తరువాయి

ద్వారా ఈ నిధులను వినియోగించనున్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో (బ్లాక్‌స్పాట్లు) ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దడంతోపాటు ట్రాఫిక్ పోలీసులకు అవసరమైన పరికరాలను సమకూర్చేందుకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

పెరుగుతున్న ప్రమాదాలు.. అప్రమత్తమైన ప్రభుత్వం

రాష్ట్రంలో 2025లో మొత్తం 27,341 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. ఈ ఏడాది సెప్టెంబర్ నాటికే 26,037 ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ గణాంకాలను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల గుర్తింపు, రహదారులపై భద్రతా చర్యలను మెరుగుపరిచేందుకు నిధులను వినియోగించనున్నారు.

75 శాతం ఖర్చు చేస్తేనే తదుపరి నిధులు

ప్రతి జిల్లా రోడ్డు భద్రతా కమిటీ నెలకు ఒకసారి సమావేశం కావాలి. సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, త్రైమాసిక పురోగతి నివేదికలు, నిధుల వినియోగ ధ్రువీకరణ పత్రాలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలి. గతంలో విడుదలైన నిధుల్లో కనీసం 75 శాతం ఖర్చు చేసిన తర్వాతే తదుపరి నిధుల విడుదలకు అర్హత ఉంటుంది. కేటాయించిన మొత్తాన్ని జిల్లా రోడ్డు భద్రతా కమిటీకి సంబంధించిన ప్రత్యేక నాన్-లాప్సబుల్ బ్యాంకు ఖాతాలోనే జమ చేస్తారు. ఖాతాలు, ఖర్చులపై అంతర్గత ఆడిట్‌తోపాటు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ద్వారా తనిఖీలు నిర్వహిస్తారు.

29 జిల్లాలకు రూ.29 కోట్లు

ప్రభుత్వం ప్రకటించిన కేటాయింపుల ప్రకారం ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కరీంనగర్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మేడ్చల్-మల్కాజిగిరి, ములుగు, నాగర్‌కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున కేటాయించారు.



ఇదిలా ఉండగా, రోడ్డు భద్రతా బడ్జెట్ నుంచి పైలట్ ప్రాతిపదికన సంగారెడ్డికి రూ.కోటి, మెదక్‌కు రూ.69 లక్షలు, ఖమ్మంకు రూ.1.65 కోట్లు, హైదరాబాద్‌కు రూ.4.7 కోట్లు ఇప్పటికే కేటాయించారు.

ట్రాఫిక్ పోలీసులకు ఆధునిక పరికరాలు

నిధుల వినియోగంలో మొదటి ప్రాధాన్యంగా ట్రాఫిక్ పోలీసులకు అవసరమైన పరికరాల కొనుగోలును నిర్ణయించారు. ఇందులో భాగంగా బ్రీత్ అనలైజర్లు, స్పీడ్ గన్లు, బాడీ-వోర్న్ కెమెరాలను సమకూర్చనున్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం వంటి ఉల్లంఘనలను గుర్తించేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి.

బ్లాక్‌స్పాట్ల వద్ద ఇంజినీరింగ్ మార్పులు

ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి అక్కడి లోపాలను సరిదిద్దనున్నారు. రోడ్ల మరమ్మతులు, జంక్షన్ల అభివృద్ధి, అవసరమైన ఇంజినీరింగ్ మార్పులు చేపట్టనున్నారు. ఈ పనులను జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమీక్షించి ఆమోదించిన తర్వాతే అమలు చేయాలి.

ప్రచార కార్యక్రమాలకు నిధులు వాడకూడదు

రోడ్డు భద్రతా నిధులను ప్రకటనలు, ప్రచార కార్యక్రమాలు, మీడియా క్యాంపెయిన్లు, ఈవెంట్ల నిర్వహణకు ఖర్చు చేయరాదని రవాణా శాఖ స్పష్టం చేసింది. నిధుల వినియోగానికి జిల్లా రోడ్డు భద్రతా కమిటీ ఆమోదం తప్పనిసరి. కేటాయించిన మొత్తాన్ని ప్రమాదాల నివారణకు నేరుగా ఉపయోగపడే పనులకే వెచ్చించాల్సి ఉంటుంది.

నంబర్ ప్లేట్లపై ఇష్టారాజ్యం ఇక కుదరదు!

హైదరాబాద్: వాహనాల నంబర్ ప్లేట్ల విషయంలో కొందరు వాహనదారులు నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. నంబర్లకు బదులుగా పేర్లు, ఫొటోలు, రాజకీయ పార్టీల గుర్తులు, జెండాలు, కుల సంఘాల పేర్లను ప్లేట్లపై ఏర్పాటు చేస్తున్నారు. మరికొందరు ఫ్యాన్సీ అక్షరాలు, వింత ఆకృతులతో నంబర్ ప్లేట్లను తయారు చేయించుకుంటున్నారు. ఇలాంటి ఉల్లంఘనలపై పోలీసులు, రవాణా శాఖ అధికారులు నిఘా పెంచుతున్నారు. ప్రతి వాహనానికి నిబంధనలకు అనుగుణమైన హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ (హెచ్ఎస్ఆర్‌పీ) ఉండాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. వాహన గుర్తింపును దాచడం, ట్రాఫిక్ నిబంధనల నుంచి తప్పించుకోవడం వంటి ఉద్దేశాలతో కొందరు నంబర్ ప్లేట్లను మార్చి వినియోగిస్తున్నారు. ఈ తరహా వ్యవహారాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల కేసు నమోదైనట్లు కథనంలో పేర్కొన్నారు. పోలీసులు, రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలపై జరిమానాలు విధిస్తున్నారు. అవసరమైన సందర్భాల్లో వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నారు.

నంబర్ ప్లేట్లకు నిర్దిష్ట ప్రమాణాలు

కేంద్ర మోటారు వాహనాల నిబంధనల ప్రకారం వాహనాల ముందు, వెనుక భాగాల్లో రిజిస్ట్రేషన్ నంబరు స్పష్టంగా, చదవడానికి వీలుగా ఉండాలి. సాధారణ ప్రైవేటు వాహనాలకు తెల్లటి ప్లేటుపై నల్లటి అక్షరాలు, వాణిజ్య వాహనాలకు పసుపు రంగు ప్లేటుపై నల్లటి అక్షరాలు ఉండాలి. బ్యాటరీతో నడిచే వాహనాల్లో ప్రైవేటు వాహనాలకు ఆకుపచ్చ నేపథ్యంపై తెల్లటి అక్షరాలు, రవాణా వాహనాలకు ఆకుపచ్చ నేపథ్యంపై పసుపు అక్షరాలు ఉండాలి. నంబర్ ప్లేట్లపై రిజిస్ట్రేషన్ నంబరు మినహా పేర్లు, హోదాలు, బొమ్మలు, రాజకీయ గుర్తులు వంటి అదనపు వివరాలను ప్రదర్శించకూడదు. ప్లేట్ల పరిమాణం, అక్షరాల ఆకృతి, అమరిక కూడా నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు ప్రత్యేక ప్రమాణాలతో తయారవుతాయి. వీటిపై క్రోమియం ఆధారిత హోలోగ్రామ్, ప్రతిబింబించే లక్షణాలున్న షీట్, ప్రత్యేక గుర్తింపు వివరాలు ఉంటాయి. నకిలీ ప్లేట్ల తయారీని అడ్డుకోవడంతోపాటు వాహనాల గుర్తింపును సులభతరం చేయడంలో ఇవి ఉపయోగపడతాయి. హెచ్ఎస్ఆర్‌పీని ప్రభుత్వ అనుమతి పొందిన తయారీదారులు లేదా సంబంధిత అధికారిక మార్గాల ద్వారానే పొందాలి. నంబర్ ప్లేట్లపై నిబంధనలను ఉల్లంఘించిన సందర్భాల్లో సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటారు. ప్రత్యేక శిక్షను నిర్దేశించని ఉల్లంఘనలకు మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 177 కింద మొదటిసారి గరిష్ఠంగా రూ.500, రెండోసారి లేదా ఆ తర్వాత గరిష్ఠంగా రూ.1,500 జరిమానా విధించే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాన్ని నడిపినట్లు తేలితే సెక్షన్ 192 వర్తిస్తుంది. ఈ సెక్షన్ ప్రకారం మొదటి ఉల్లంఘనకు రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు జరిమానా విధించవచ్చు. రెండోసారి లేదా ఆ తర్వాత ఉల్లంఘనకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు జరిమానా, ఏడాది వరకు జైలు శిక్ష లేదా రెండూ విధించే అవకాశం ఉంది. అయితే ఈ శిక్షలు నంబర్ ప్లేట్ రూపంలో ఏ చిన్న మార్పు చేసినా ఆటోమేటిక్‌గా వర్తించవు. కేసు స్వభావం, వర్తించే చట్ట నిబంధనల ఆధారంగా చర్యలు ఉంటాయి. నంబర్ ప్లేట్లను ఇష్టానుసారంగా మార్చడం, అసలు రిజిస్ట్రేషన్ గుర్తింపును దాచడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వాహనానికి నిబంధనలకు అనుగుణమైన హెచ్ఎస్ఆర్‌పీ ఏర్పాటు చేసుకోవాలని, నంబర్లు స్పష్టంగా కనిపించేలా చూసుకోవాలని చెబుతున్నారు.

రైతులకు అండగా పౌల్ట్రీ రంగం



-మొదటిపేజీ తరువాయి

పౌల్ట్రీ రైతులు, వ్యాపారులకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని మంత్రులకు సూచించారు. రాష్ట్రంలో ఉన్న బఫర్ నిల్వలపై సమీక్షించి దాణా సమస్యను 48 గంటల్లో పరిష్కరించాలని మంత్రి శ్రీహరిని ఆదేశించినట్లు చెప్పారు.

అనుమతులకు సింగిల్ విండో విధానం

గ్రామ పంచాయతీల పరిధిలో పౌల్ట్రీ ఫారాల నిర్మాణానికి అవసరమైన అనుమతులను సింగిల్ విండో విధానంలో మంజూరు చేసేలా మార్పులు తీసుకొస్తామని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. పరిశ్రమల ఏర్పాటులో జాప్యాన్ని తగ్గించి, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు.

ఫ్యూచర్ సిటీలో కన్వెన్షన్ సెంటర్

పౌల్ట్రీ రంగానికి సంబంధించిన సమావేశాలు, సదస్సులు నిర్వహించుకునేందుకు ఫ్యూచర్ సిటీలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడానికి స్థలం కేటాయిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను గ్లోబల్ సమిట్ వేదికగా ప్రభుత్వానికి సమర్పించాలని పరిశ్రమ ప్రతినిధులకు సూచించారు.

రైతులకు అండగా పౌల్ట్రీ రంగం

రోజుకు 5.30 కోట్ల గుడ్ల ఉత్పత్తితో విద్యార్థులు, యువతకు పౌష్టికాహారం అందించడంలో పౌల్ట్రీ రంగం కీలక పాత్ర పోషిస్తోందని సీఎం పేర్కొన్నారు. ఈ పరిశ్రమ కోళ్లు, గుడ్ల ఉత్పత్తికే పరిమితం కాకుండా రైతుల ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేస్తోందన్నారు. ఒడిదొడుకులను తట్టుకొని పరిశ్రమను నిలబెట్టేందుకు చేస్తున్న కృషిని ప్రభుత్వం అభినందిస్తోందని చెప్పారు.

శాశ్వత పరిష్కారం దిశగా విధానాలు

పౌల్ట్రీని ప్రాధాన్య రంగంగా గుర్తించి, పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా విధానాలు రూపొందిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాలానుగుణంగా, క్షేత్రస్థాయి అవసరాలకు అనుగుణంగా వాటిని మెరుగుపరుస్తామన్నారు. తెలంగాణలో విధానపరమైన జాప్యం లేదని, గత ప్రభుత్వాలు రూపొందించిన మంచి విధానాలను కొనసాగిస్తూనే కొత్త పాలసీలను తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా విడుదల

-మొదటిపేజీ తరువాయి

దరఖాస్తులు అందాయి. వీటిలో 31,314 దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. మిగిలిన 5,68,105 దరఖాస్తులకు ఆమోదం లభించింది. వీరిలో 3,36,668 మంది పురుషులు, 2,31,433 మంది మహిళలు ఉన్నారు. జిల్లాలవారీగా చూస్తే మేడ్చల్-మల్కాజిగిరిలో 1,36,239, రంగారెడ్డి జిల్లాలో 1,44,161 దరఖాస్తులు ఆమోదం పొందాయి.

వరంగల్ నియోజకవర్గంలో 6.21 లక్షల ఓటర్లు

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి 6,70,407 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 49,321 తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన 6,21,086 దరఖాస్తులకు ఆమోదం లభించింది. వీరిలో 3,73,984 మంది పురుషులు, 2,47,095 మంది మహిళలు ఉన్నారు.

డిసెంబరు 10 వరకు అభ్యంతరాలకు అవకాశం

ముసాయిదా ఓటర్ల జాబితాను తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్ ఎవశీవశ్రీఖఅస్త్రుఖు.అఱఎ.ఱఅలో పరిశీలించవచ్చు. జాబితాలో పేర్లు లేని అర్హులైన పట్టభద్రులు కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి ఫారం-18 సమర్పించాలి. వివరాల్లో మార్పులు ఉంటే ఫారం-8, అనర్హుల పేర్ల తొలగింపునకు ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. నవంబరు 25 నుంచి డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరిస్తారు.

డిసెంబరు 30న తుది జాబితా

అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిశీలించిన అనంతరం డిసెంబరు 30న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత కూడా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు కొత్తగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో 5,76,462 దరఖాస్తులు రాగా, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గంలో 5,63,282 దరఖాస్తులు వచ్చాయి.

ఫారం-18తో ఆన్‌లైన్‌లో నమోదు

అర్హులైన పట్టభద్రులు ఎవశీవశ్రీఖఅస్త్రుఖు.అఱఎ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఫారం-18 సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. వెబ్‌సైట్‌లో గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గానికి సంబంధించిన ఓటరు నమోదు ఎంపికను ఎంచుకుని, ముందుగా నియోజకవర్గం, అనంతరం జిల్లాను ఎంపిక చేయాలి.

వ్యక్తిగత, చిరునామా వివరాలు

దరఖాస్తులో పేరు, ఇంటిపేరు, తండ్రి లేదా తల్లి లేదా భర్త పేరు, పుట్టిన తేదీ, విద్యార్హతలు, వృత్తి తదితర వివరాలను నమోదు చేయాలి. దివ్యాంగులైతే సంబంధిత వివరాలను అందించాలి. ఇంటి నంబరు, వీధి, ప్రాంతం, గ్రామం లేదా పట్టణం, పోస్టాఫీసు, మండలం, పిన్‌కోడ్ వంటి చిరునామా వివరాలను పొందుపరచాలి.

విద్యార్హత ధ్రువీకరణ తప్పనిసరి

ఓటరు గుర్తింపు కార్డు నంబరు, అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లా వివరాలతోపాటు డిగ్రీ లేదా అర్హత కలిగిన డిప్లొమా చదివిన విద్యాసంస్థ పేరు, ఉత్తీర్ణత సాధించిన సంవత్సరం వంటి వివరాలను నమోదు చేయాలి. పాస్‌పోర్టు సైజు ఫొటోను 100 కేబీ లోపు, డిగ్రీ లేదా డిప్లొమా సర్టిఫికెట్‌ను ఇమేజ్ ఫార్మాట్‌లో 200 కేబీ లోపు అప్‌లోడ్ చేయాలి. గతంలో మరో గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో ఓటు నమోదు చేసుకోలేదని డిక్లరేషన్ ఇవ్వాలి. చివరగా మొబైల్ నంబరు, ఈ-మెయిల్ వివరాలు నమోదు చేసి క్యాప్చా కోడ్ ఎంటర్ చేసిన తర్వాత దరఖాస్తును సమర్పించాలి.

నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారుడి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాజర్షి షా
- ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు.



సికె.న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

పట్టణంలోని నీలా నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన పసుపుల రాజు నూతన గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించి, లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నూతన గృహాన్ని పరిశీలించి, ఇంటి నిర్మాణ నాణ్యత, కల్పించిన వసతులను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని చక్కటి గృహాన్ని నిర్మించుకున్న లబ్ధిదారుడిని అభినందించారు.జిల్లాలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి పక్కా ఇల్లు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు పసుపుల రాజు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సాకారమైందని ఆనందం వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి, సహకరించిన జిల్లా కలెక్టర్‌తో పాటు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, హౌసింగ్ ఈఈ నాసిర్, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలి..
దళిత/ గిరిజన వర్గాలపై దాడులను అరికట్టాలి!

- మత్తు పదార్థాలు, అక్రమ బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి -- జిల్లా ఎస్పీ గారికి.
- వీఆర్ఎ నాయకుల విజ్ఞప్తి



సికె.న్యూస్. అదిలాబాద్ ఆదిలాబాద్ జిల్లా ప్రజల భద్రత, యువత భవిష్యత్తు, దళితుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా వీఆర్ఎ నాయకులు ఈరోజు..

జిల్లా ఎస్పీ గారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి వినతిపత్రం అందజేశారు.జిల్లాలో గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, బెల్ట్ షాపులు, కల్తీ మద్యం, కల్తీ కల్లు విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతినడమే కాకుండా, పేద కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా జిల్లాలో దళిత /గిరిజన సమాజంలోని వివిధ వర్గాల ప్రజలపై జరుగుతున్న దాడులు, కులవివక్ష, అవమానాలు, హత్యలు వంటి ఘటనలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు రక్షణ కల్పించాలని, వర్తించే సందర్భాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని కోరారు.మత్తు పదార్థాలు లేని సమాజం.. కులవివక్ష లేని సమాజం.. భయంలేని జీవనం ప్రతి పౌరుడి హక్కు. ప్రజల ప్రాణాలు, యువత భవిష్యత్తు, దళితుల ఆత్మగౌరవ పరిరక్షణ విషయంలో వీఆర్ఎ నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు.విజ్ఞప్తి చేసిన వారిలోకూడాల స్వామి మాదిగ

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుఅరెల్లి మల్లేష్ మాదిగ, అడ్వకేట్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర సీనియర్ నాయకులు అన్నపాగా అశోక్, కారెం రవి, దుబ్బాక సుభాష్ సిరిసిల్ల భూమయ్య, ఆరేపల్లి గణేష్, గోటుముక్కులే మధుకర్, చిట్టి రవి, గజ్జల అశోక్, రోడ్డ గంగన్న దాసరి అశోక్, కడదారపు భూమన్న, గోధుమల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- సైబర్ మోసాల పట్ల బ్యాంకు ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి
- మానాజిపేటలో ఆర్థిక సమ్మిళిత పథకాల ప్రచార కార్యక్రమం



సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:

ప్రభుత్వం అమలు చేస్తున్న జీవిత బీమా పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బ్యాంకు ఖాతాదారులు సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

బుధవారం ఘనపురం మండలం మానాజిపేట గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక సమ్మిళిత పథకాల ప్రచార కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్‌తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మానాజిపేట గ్రామంలో ఇప్పటికే 80 శాతం మంది ప్రజలు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలను వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఆర్థిక సమ్మిళిత పథకాల అమలులో గ్రామం ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు.

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా రూ.20 వార్షిక ప్రీమియంతో రూ.2 లక్షల ప్రమాద బీమా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా రూ.436 వార్షిక ప్రీమియంతో రూ.2 లక్షల జీవిత బీమా పొందవచ్చని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాల్లో చేరాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా కుటుంబ జీవిత బీమా యోజనలో గ్రామానికి చెందిన 150 మంది ఇప్పటికే నమోదు చేసుకున్నారని, మిగిలిన వారు కూడా త్వరగా నమోదు చేసుకోవాలని కోరారు.ప్రస్తుత కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి బ్యాంకులు రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకోకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలని సూచించారు. బ్యాంకు ఖాతాదారులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు క్లిక్ చేయడం, ఓటీపీలు ఇతరులకు తెలియజేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు.

జిల్లాలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న సేవలను కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వ ఆసుపత్రికి రూ.2 కోట్ల సీఎస్ఆర్ నిధులతో సీటీ స్కాన్ యంత్రాన్ని అందించడం, పాఠశాల భవనాల నిర్మాణానికి రూ.కోటి మేర సహకారం అందించడం అభినందనీయమన్నారు. గ్రామంలో మిగిలిన 20 శాతం మందిని కూడా బీమా పథకాల పరిధిలోకి తీసుకురావాలని బ్యాంకు అధికారులకు సూచించారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ మాట్లాడుతూ, ఆర్బీఐ ఆదేశాల మేరకు లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆర్థిక సమ్మిళిత పథకాల ప్రచార శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి బ్యాంకు ఖాతాదారుడు రీ-కేవైసీ పూర్తి చేసుకోవాలని, నిరుపయోగంగా ఉన్న ఖాతాలను సక్రమంగా వినియోగించాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఆర్బీఐ జనరల్ మేనేజర్ సుప్రభాత్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీజీఎం రవీంద్ర మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాల ప్రాముఖ్యతను వివరించారు. బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవడంతో పాటు ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన వరలక్ష్మి, మల్లమ్మలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కులను అందజేశారు. క్లెయిమ్ చేయని ఖాతాలకు సంబంధించి రూ.3.15 లక్షల చెక్కును మండల మహిళా సమాఖ్యకు అందించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.10 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ శ్రీలత రాఘవేందర్, లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, బ్యాంకు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపు నిర్వహణకు అక్రమంగా అనుమతులు ఇచ్చిన ఆరుగురు విడిసి సభ్యులు అరెస్ట్.

- ఆరుగురు విడిసి సభ్యులు రిమాండ్.
- అనుమతులకు రూ.15 వేలు వసూలు చేసిన సభ్యులు.
- అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్.
- గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.
- గుడిహత్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్

సికె(న్యూస్.గుడిహత్నూర్ గుడిహత్నూర్ మండలంలోని మన్నూర్ గ్రామం సాయినగర్‌కు చెందిన సోలంకి మహేష్ ఎలాంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపు నిర్వహిస్తూ అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలో గుడిహత్నూర్ ఎస్ఐ ఎల్. శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించి మహేష్‌ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

విచారణలో భాగంగా, గతంలో గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహించాలంటే గ్రామాభివృద్ధి పేరుతో రూ.15,000 చెల్లించాలని వీడిసి సభ్యులు ఆరుగురు వ్యక్తులు బెదిరించి బలవంతంగా వసూలు చేసినట్లు మహేష్ వెల్లడించాడు. ఈ మేరకు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో అక్రమంగా మద్యం విక్రయించిన వ్యక్తితో పాటు బెదిరించి డబ్బులు వసూలు చేసిన వీడిసి సభ్యులను ఆరుగురు వ్యక్తులు కలిపి మొత్తం ఏడుగురిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.

నిందితుల వివరాలు:

1. సోలంకి మహేష్ (31), o/శీ నారాయణ, సాయినగర్, మన్నూర్ గ్రామం, గుడిహత్నూర్ మండలం.
2. తెలంగే జ్ఞానేశ్వర్ (32), o/శీ రాంచందర్, మన్నూర్ గ్రామం.
3. పూరి గజానంద్ (37), o/శీ ప్రకాష్, సాయినగర్, మన్నూర్ గ్రామం.
4. బాబు ముండే (49), o/శీ మారుతి, సాయినగర్, మన్నూర్ గ్రామం.



5. రాథోడ్ ఏకనాథ్ (45), o/శీ నానా, సాయినగర్, మన్నూర్ గ్రామం.
6. కడం దిగంబర్ (55), o/శీ విశ్వనాథ్, సాయినగర్, మన్నూర్ గ్రామం.
7. తెలంగ్ నారాయణ (40), o/శీ రాంచందర్, సాయినగర్, మన్నూర్ గ్రామం.

ఈ కేసులో నిందితులందరినీ అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు, ఇందులో భాగంగా ఆరుగురు వీడిసి సభ్యులు రిమాండ్ కు తరలించినట్లు గుడిహత్నూర్ ఎస్ఐ ఎల్. శ్రీకాంత్ తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రత్యేక కృషి చేస్తాం -- డాక్టర్ నరేష్ జాదవ్ గారు



సికెన్యూస్. ఆదిలాబాద్: హైదరాబాద్‌లో ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గౌరవ శ్రీ సచిన్ సావంత్ గారిని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్‌చార్జ్ శ్రీ బి.ఎం. సందీప్ గారిని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేయడం, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. అలాగే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు, పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషి, ప్రజా సమస్యల పరిష్కారం, ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు.

ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న తీరును వివరించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి గారు, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ గారు, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ మంగేష్ దేవతాడే గారు, జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇన్‌చార్జ్ గౌలి సంజీవ్ కుమార్ గారు, పలువురు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కెజిబివి కొత్తగూడను సందర్శించిన జిల్లా జిఇసిఒ విజయలక్ష్మి



సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి:దుర్గం మురళి

మహబూబాబాద్ కొత్తగూడ: జిల్లా జిఇసిఒ విజయలక్ష్మి మేడమ్ కెజిబివి కొత్తగూడ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రగతి, పరీక్షల సన్నద్ధత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు

అనంతరం పాఠశాలలోని వంటగది, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారుఅనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి, రాబోయే ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచనలు చేశారు.

బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం – మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ

సికె.న్యూస్.బోథ్:బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ గారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ గారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం ఆలోచిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోందని, జై కిసాన్ అనే నినాదంతో రైతులకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు.రైతులు ఎలాంటి నష్టాలకు గురికాకుండా మార్కెట్ కమిటీ నిరంతరం వారి వెన్నంటే ఉంటుందని తెలిపారు. ప్రతిరోజూ పత్తి కొనుగోళ్లు ఆన్ లైన్ విధానంలో పారదర్శకంగా జరుగుతున్నాయని, కొనుగోలు పూర్తయిన వెంటనే మార్కెట్ ఫీజును నిబంధనల ప్రకారం జమ చేస్తున్నామని వివరించారు.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మార్కెట్ ఫీజు ఏడు లక్షల రూపాయలు అధికంగా వసూలైందని తెలిపారు. కరువు ప్రభావంతో పంట దిగుబడులు తగ్గినప్పటికీ, జరిగిన కొనుగోళ్లపై మార్కెట్ ఫీజు వసూలు చేయడం జరిగిందని చెప్పారూ . మార్కెట్ కమిటీ తన పరిధిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని పేర్కొన్నారు.రైతులకు ఎక్కడైనా అన్యాయం జరిగినా, తూకం విషయంలో ఎవరైనా మోసాలకు పాల్పడినా రైతులు వెంటనే మార్కెట్ కమిటీ దృష్టికి తీసుకురావాలని, అటువంటి ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలిటి మోహన్ రెడ్డి మార్కెట్ కమిటీ సభ్యులు జింగాల భోజన్న ఇట్టిడి సత్యనారాయణ రెడ్డి మునీశ్వర్ సోమన్న నడికుంటా అనిత కైలాష్ కుమార్ ఆత్రం నగేష్ మల్లెపూల విజయ్ నందకుమార్ ఎస్ కే యూసఫ్ కైలాస్ మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు



ఆధునిక యాంత్రీకృత ధోబీఘాట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రజకుల ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సి.కే న్యూస్ ఆదిలాబాద్:ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన యాంత్రీకృత ధోబీఘాట్ సేవలను రజకులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు.బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని దస్నాపూర్ ధోబీ కాలనీలో అంజని పుత్ర కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధునిక యాంత్రీకృత ధోబీఘాట్‌ను కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, బహుజన వీరవనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంప్రదాయ కులవృత్తుల అభివృద్ధి, రజకుల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆధునిక యంత్రాలను వినియోగించుకోవడం ద్వారా సంప్రదాయ వృత్తిని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. యాంత్రీకృత ధోబీఘాట్ వల్ల శారీరక శ్రమ తగ్గడంతో పాటు సమయం ఆదా అవుతుందని, తక్కువ సమయంలో ఎక్కువ పనిని పూర్తి చేసి మెరుగైన ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

సొసైటీ సభ్యులందరూ సమన్వయంతో, ఐకమత్యంగా ఉంటూ ధోబీఘాట్‌ను సమర్థవంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఆధునిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి డి. సోనియా, మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, స్థానిక వార్డు కౌన్సిలర్ యోగేష్, అంజని పుత్ర కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, రజక సంఘం నాయకులు, దత్తు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ శాఖ అనుమతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ రాజర్షి షా



సికె.న్యూస్. ఆదిలాబాద్:జిల్లాలోని ఏజెన్సీ, అటవీ ప్రాంతాల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వాటికి సంబంధించిన అటవీ శాఖ అనుమతులపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా పీవీటీజీ కోర్ ప్రాంతాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని, రిజర్వ్ ఫారెస్ట్ (ఆర్ఎఫ్) పరిధిలో ఉన్న ఇళ్లకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద గిరిజన లబ్ధిదారులకు గృహ నిర్మాణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే ఆర్ఓఎఫ్ఆర్ పట్టా భూముల్లో లబ్ధిదారుల ఆధ్వర్యంలో చేపడుతున్న పాత చేదబావుల పూడికతీత, కొత్త చేదబావుల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఏజెన్సీ గ్రామాల్లో గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ సంఘాల భవనాల నిర్మాణాలకు సంబంధించి ఎదురవుతున్న అటవీ శాఖ అనుమతుల సమస్యలపై అధికారులతో చర్చించారు. గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, హౌసింగ్, విద్యుత్ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న క్లియరెన్స్‌లను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పెండింగ్ అనుమతులను త్వరితగతిన పొందాలని, అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో మంద మకరంద్, అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖదేవ్ బొబాడే, హౌసింగ్ పీడీ శంకర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికిమంత్రి పొంగులేటి భరోసా..

- **ఎంబీబీఎస్ పూర్తి చేసే వరకు ఏటా ఆర్థిక సాయం చేస్తానని అభయం**
- **తొలివిడతగా రూ.50 వేలు అందజేసి అండగా నిలిచిన శీనన్న**



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం: పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదనే సంకల్పంతో వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థినికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలిచారు. ఎంబీబీఎస్ చదువు పూర్తయ్యే వరకు ఏటా ఆర్థిక సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు.నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామానికి చెందిన బచ్చలకూరి రామారావు కుమార్తె రిషిత సంగారెడ్డిలోని రాజరాజేశ్వరి వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతోంది. కళాశాల ఫీజుల చెల్లింపునకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో బుధవారం మంత్రి పొంగులేటిని కలిసి తన పరిస్థితిని వివరించి సాయం కోరింది. విద్యార్థిని అభ్యర్థనపై మంత్రి వెంటనే స్పందించి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా వైద్య విద్య పూర్తయ్యే వరకు ప్రతి ఏటా అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థినికి సూచించారు. మంత్రి చూపిన చొరవకు రిషిత కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి వెంకటేశ్వర్లు, నాయకులు కొత్తపల్లి సుబ్బారావు, సత్యాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా సీపీఐ 2027 సభ్యత్వ నమోదు

- **కలకోటలో సభ్యత్వ నమోదునుప్రారంభించిన మండల కార్యదర్శి యంగల ఆనందరావు**
- **కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని ఉద్ఘాటన**



మధిర నవంబర్ 25(సికె న్యూస్)మధిర నియోజకవర్గ బోనకల్ గ్రామీణ స్థాయిలో పార్టీ పునాదులను మరింత పటిష్టం చేయడంతో పాటు, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసే నూతన శ్రేణులను సమీకరించే లక్ష్యంతో సీపీఐ 2027 సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బోనకల్ మండలంలో శ్రీకారం చుట్టారు.మండలంలోని కలకోట గ్రామంలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ఈ కార్యక్రమాన్ని బుధవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సీనియర్ కామ్రేడ్ యంగల ఏలీసుకు నూతన పార్టీ సభ్యత్వ రసీదును అందజేశారు.అనంతరం జరిగిన సమావేశంలో యంగల ఆనందరావుమాట్లాడుతూ,కమ్యూనిస్టు పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని స్పష్టం చేశారు.నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం పార్టీ అలుపెరగని పోరాటాలు సాగిస్తోందని పేర్కొన్నారు.పార్టీ సిద్ధాంతాలు, ఆశయాల పట్ల నిబద్ధత కలిగిన ప్రతి ఒక్కరినీ పార్టీలో భాగస్వాములను చేస్తూ, గ్రామస్థాయిలో సీపీఐని తిరుగులేని శక్తిగా విస్తరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాతంగి శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ వెంగళ సుందర్రావు, గ్రామ శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్ తదితరులు పాల్గొన్నారు

యాజమాన్యం, కార్మికుల సమన్వయంతోనే సింగరేణి ప్రగతి!



- **జేపీఆర్, కిష్టారం ఓసీ నూతన ప్రాజెక్ట్ ఆఫీసర్లకు ఐఎన్టీయూసీ ఘన సత్కారం**
- **సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తూ ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి: త్యాగరాజన్**
- **పదవీ విరమణ పొందనున్న జేటీఓ చెన్నకేశవరావుకు ఆత్మీయ వీడ్కోలు**

సత్తుపల్లి:సంస్థ పురోగతి, నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో యాజమాన్యం, కార్మిక సంఘాల సమన్వయం అత్యంత కీలకమని ఐఎన్టీయూసీ సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ స్పష్టం చేశారు. సత్తుపల్లి సింగరేణి పరిధిలోని జేపీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ ప్రాజెక్టులకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రాజెక్ట్ ఆఫీసర్లు సునీల్ వర్మ, బొల్లం శ్రీనివాస్‌లను ఐఎన్టీయూసీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

?జేపీఆర్ ఓసీ పిట్ సెక్రటరీ సీతారామరాజు, కిష్టారం ఓసీ పిట్ సెక్రటరీ షణ్ముఖాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో త్యాగరాజన్‌తో పాటు సత్తుపల్లి ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు నూతన అధికారులకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా త్యాగరాజన్ మాట్లాడుతూ.. నూతన అధికారులు కార్మికుల సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, కార్మికులు--యాజమాన్యం మధ్య సత్సంబంధాలకు వారధిలా నిలిచి సంస్థను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.జేటీఓ చెన్నకేశవరావుకు ఆత్మీయ సత్కారం ఈ నెలాఖరులో పదవీ విరమణ పొందనున్న జేటీఓ చెన్నకేశవరావును ఐఎన్టీయూసీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయన సుదీర్ఘ సేవలను కొనియాడారు. త్యాగరాజన్ మాట్లాడుతూ.. చెన్నకేశవరావు ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు చేపట్టకముందు యూనియన్ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, కార్మికుల సమస్యలను తక్షణమే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ముందుండేవారని గుర్తుచేశారు. కార్మికుల పట్ల ఆయన చూపిన నిబద్ధత, సేవాభావం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధికారులతో పాటు ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, బ్రాంచ్ సెక్రటరీలు మురళీకృష్ణ, నగేష్, నజీర్, జగదీష్, రమేష్, సది, ఇక్బాల్, ఖాజా, రాజేందర్, ఆకుల వెంకన్న, దొంతమల్ల శ్రీను, వామనమూర్తి, యాకూబ్, అన్వర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురం గ్రామంలో ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకంని ప్రారంభించిన సర్పంచ్ ఆవుల నరసింహారావు.&మండల అధ్యక్షుడు కన్నె బోయిన గోపి యాదవ్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం బస్వాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకాన్ని సర్పంచ్ ఆవుల నరసింహారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, , సీపీఐ రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ మాట్లాడుతూ... ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడం ద్వారా నిరుపేదల జీవితాల్లో భద్రత, భరోసా, నమ్మకాన్ని నింపుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృషితో రాష్ట్రంలోని నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా, ప్రతి కుటుంబానికి అండగా నిలవడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్గం శ్రీనివాసరావు, కుక్కల గోపి, చంద్రకాని నరసింహారావు, షాజహాన్, యాదయ్య, బుర్ర ముత్తయ్య, మెండే నాగేశ్వరరావు, రోశయ్య, పాండురంగారావు, శీను, రమేష్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధినేనిగూడెం గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన



- **సర్పంచ్ వేల్పుల వెంకటరావమ్మ వెంకటేశ్వర్లు**
- **సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్**

మధిర నవంబర్ 25(సికె న్యూస్)మధిర మండలం సిద్దినేని గూడెం గ్రామంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. సర్పంచ్ వేల్పుల వెంకట్రావమ్మ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత, భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంలో నమోదు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ, ఇంత గొప్ప చరిత్రాత్మక పథకాన్ని అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కటికల కృష్ణారెడ్డి, రామ్ శెట్టి రాంబాబు, వేల్పుల పవన్ సెక్రెటరీ రామకృష్ణ రమేష్ గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాలకు హాజరు..నూతన జంటలకు ఆశీర్వచనాలు

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో విస్తృతంగా పర్యటించిన మంత్రి పొంగులేటి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో విస్తృతంగా పర్యటించారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన జంటలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పిల్లాపాపలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఖమ్మంలోని కావేరి రిసార్ట్స్‌లో దగ్గుపాటి శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం లక్ష్మీ చంద్ర గార్డెన్స్‌లో ఖమ్మం కొత్తగూడెం 15వ డివిజన్‌కు చెందిన మొర్రి మేకల అమరయ్య కుమారుడి వివాహానికి, సూర్యదేవర ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామానికి చెందిన అనంతుల లక్ష్మీనారాయణ కుమార్తె వివాహానికి, టేకులపల్లి లోని రాజరాజేశ్వరి కన్వెన్షన్ సెంటర్లో మాణిక్య నగర్ కు చెందిన కొండూరు గోవిందరావు కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు.అలాగే ఖానాపురంలోని కొలిపాక ఫంక్షన్ హాల్‌లో కొండబోయిన పిచ్చయ్య కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్నారు. కారేపల్లిలో గుగులోతు రవి నాయక్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను మనస్ఫూర్తిగా దీవించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.. టేకులపల్లి వద్ద బొమ్మనపల్లి ధర్మయ్య కూతురి వివాహ వేడుకకు, కొత్తగూడెంలోని ఎస్ కే టి అపార్ట్మెంట్స్ హనుమాన్ బస్తీలో కాకొల్లు నాగేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకకు హాజరై దీవించారు. ఈ కార్యక్రమాల్లో.. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఇల్లూరులో ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి



మధిర నవంబర్ 25(సికె న్యూస్)ఇల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు (25-11-2026) నుంచి ఇందిరమ్మ బీమా పథకానికి ఆన్‌లైన్ నమోదు జరుగుతుంది. కావున గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరుతున్నాము. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేయడమే లక్ష్యం!చేకూరి ఆదిలక్ష్మి సర్పంచ్, ఇల్లూరు

గిరిజన తండాలో ఘనంగా కార్తీక పౌర్ణమి ఉత్సవాలు

రామాలయ కమిటీ చైర్మన్ శ్రీను నాయక్ ప్రధాన కార్యదర్శి సందీప్ నాయక్



గరేదేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామస్తులు భక్తులు నడుమ మాలధారణ స్వాములచే కార్తీక పౌర్ణమి ఉత్సవాలు నిర్వహించారు మొదటగా 108 దీపాలు వెలిగించి శివలింగాకారంలో శివయ్య స్వామి భక్తులకు దర్శనం ఇచ్చి తదనంతరం పంచామృతాభిషేక అభిషేక కార్యక్రమం నిర్వహించి గిరిజన భక్తులు ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర అంటూ ప్రత్యేక శ్లోకంతో దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి చెక్కభజన నిర్వహించి స్వాములు భజన కార్యక్రమం నిర్వహించి గ్రామ భక్తులను ఉత్తేజపరిచినారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీను నాయక్ ప్రధాన కార్యదర్శి సందీప్ నాయక్ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మంగతి సైదా నాయక్ గుగులోతు బాబు నాయక్ మాజీ ఎంపీటీసీ వెంకట్రాశీ నాయక్ మాలధారణ స్వాములు సుధాకర్ నాయక్ నరసింహ నాయక్ వీరు నాయక్ గ్రామ భక్తులు ఫుల్ సింగ్ నాయక్ సర్దార్ నాయక్ రాజు నాయక్ జబ్బర్ లాల్ గ్రామ భక్తులుమహిళలు తదితరులు పాల్గొన్నారు

రైతులపై ఈ ప్రభుత్వం ముసలి కన్నీరు కారుస్తోంది

- ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు -- ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 25, 2026:తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల గోడు వినే నాధుడే లేకుండా పోయాడని, రైతుల సమస్యలపై ప్రభుత్వం ముసలి కన్నీరు కారుస్తోందని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న విమర్శించారు.ఆరు నెలల పాటు ఎండ, వానలను తట్టుకొని, అరకొర నీటితో రాత్రింబవళ్లు కష్టపడి పంట పండించిన రైతులు ధాన్యం కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంట కోసి, ధాన్యాన్ని మార్కెట్లలో ఆరబోసి, కూలీలను పెట్టి తాలు వేరు చేసి, ధాన్యాన్ని రాశులుగా సిద్ధం చేసుకున్నప్పటికీ తూకం వేసి కొనుగోలు చేయకపోవడం బాధాకరమన్నారు.దాదాపు నెల రోజుల క్రితం ఆగమేఘాల మీద మార్కెట్లను ప్రారంభించి, కొబ్బరికాయలు కొట్టి కొనుగోళ్లకు శ్రీకారం చుట్టినప్పటికీ ఇప్పటివరకు ధాన్యం సేకరణలో ఆశించిన పురోగతి లేదని విమర్శించారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రైవేటు మిల్లులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రైవేటు మిల్లర్లు క్వింటాలుకు ఐదు కిలోల తరుగు తీస్తూ, అదనంగా లక్షకు మూడు రూపాయల చొప్పున కోత విధించడంతో పాటు హమాలీ చార్జీలు పెంచి రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. అప్పుల బాధతో రైతులు మిల్లర్లకు తలవంచి ధాన్యం అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే దాదాపు 70 శాతం ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్ముకోగా, మిగిలిన 30 శాతం ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా గుర్తించి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు.లేనిపక్షంలో రైతన్నలతో కలిసి ఉద్యమించాల్సి వస్తుందని, రైతుల ఆగద

బస్వాపురం గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం

- ముఖ్యఅతిథి ఖమ్మం రీజినల్ హెడ్ డిజిఎంకే
- ముత్తయ్య కళ్యాణపు నాగేశ్వరరావు కుటుంబాలకు
- రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కులను అందజేసిన
- సర్పంచ్ ఆవుల నరసింహారావు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.బస్వాపురం గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఖమ్మం రీజినల్ హెడ్ డీజీఎం కే వెంకట్రావు రావడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ జూఎయిఎ జూఎంఎఎ లాంటి ఇన్సూరెన్సును ఖాతాదారులు వినియోగించుకోవాలని కోరారు ఇటీవలే మరణించిన బుర్ర ముత్తయ్య కళ్యాణపు నాగేశ్వరరావు కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కులు రెండు లక్షల రూపాయలు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆవుల నరసింహారావు ఉప సర్పంచ్ చంద్రకాని నరసింహారావు రామకృష్ణాపురం సర్పంచ్ గాదె నాగలక్ష్మి బ్యాంక్ మేనేజర్ గాంధీ శివకుమార్ గ్రామ పెద్దలు తదురులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని వేలుబెల్లి కి చెందిన డొంకదు మంజుల కుమారస్వామి (గుంజేడు ట్రస్ట్ డైరెక్టర్) కూతురు మధుప్రియ వివాహం శేఖర్ తో జరిగిన వివాహ వేడుకలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోత్ రూఫ్ సింగ్, వజ్జ వెంకట లక్మి – సురేందర్) ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, స్థానిక సర్పంచ్ వజ్జ అక్షయ్ వర్మ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వజ్జ రమేష్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

నవంబర్ 26 న, భారత రాజ్యాంగ దినోత్సవం,

- రాజ్యంగా రచయిత డాక్టర్ బాబా సాహెబ్అంబేద్కర్,
- వారి రాజ్యాగం దేశానికి రక్షణ,

సీ కే న్యూస్ చేగుంట:భారతదేశ ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు.
1949 నవంబర్ 26న మన రాజ్యాంగం ఆమోదించబడింది.
1950 జనవరి 26న అమలులోకి వచ్చింది.
డా. బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం.
కులం, మతం, ప్రాంతం, ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించింది మన రాజ్యాంగం.
రాజ్యాంగాన్ని గౌరవిద్దాం, దాని విలువలను కాపాడుకుందాం.
రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ కు ఘన నివాళులు,



నాగులవంచలో మాగం పవన్ -- నందిని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని వివిసి ఫంక్షన్ హాల్లో మాగం కొండలు, వరలక్ష్మి దంపతుల ఏకైక కుమారుడు మాగం పవన్, నందినిల వివాహ వేడుక ఘనంగా జరిగింది.
ఈ వివాహ వేడుకకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, నాగులవంచ దేవాలయ కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, నాగులవంచ గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు ఇమ్మడి కాశయ్య, నాగులవంచ మాజీ నీటి సంఘం అధ్యక్షులు ఎల్లంపల్లి చిన్నప్పరావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు ఏనిశెట్టి రాజేశ్వరరావు, ఎర్రబోయిన పుల్లయ్య, మాగం కొండలరావు తదితర ప్రముఖులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా నూతన వధూవరులు మాగం పవన్, నందినిలను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినలింగాల కమల్ రాజ్

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామంలో పర్యటించిన ఖమ్మం జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ మధిర నియోజకవర్గ దీ=నా పార్టీ ఇంచార్జ్ శ్రీ లింగాల కమల్ రాజు
ముందుగా బత్తుల సింహాద్రి–పావని లా వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి.
లి అనంతరం ఇటీవలే మరణించిన కోమట్లగూడెం మాజీ సర్పంచ్ దీ=నా పార్టీ సీనియర్ నాయకులు వేముల నర్సయ్య చిత్రపటానికి పూలమాల అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు
ఈ కార్యక్రమంలో చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంకెన రమేష్,గురిజాల హనుమంతరావు,గడ్డం శ్రీనివాసరావు,సర్పంచ్ కొండూరి పరిశుద్ధ రావు,బండి రామారావు, పాపినేని రంగారావు, కొండలరావు,కోపూరి నవీన్, నాదెండ్ల



వెంకటేష్,తుమ్మలపల్లి శ్రీనివాసరావు,ఎర్ర శ్రీనివాసరావు,పల్లపు అంకాలు, బత్తుల వెంకటేశ్వర్లు,వేముల వెంకటేశ్వర్లు,వేముల సీతారాములు, కొండూరి జయరాజు, కొరివి జులోను, మిట్టపల్లి జార్జి తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా సదర్ ఉత్సవాలు....



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : సదర్ ఉత్సవాలకు లిబాసు హనుమంతు నాయుడు ని ఆహ్వానించిన సదర్ ఉత్సవ కమిటీ & శ్రీ కృష్ణ యాదవ సంఘం సభ్యులు ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు గారి స్వగృహం నందు ఈనెల 30వ తేదీ అనగా సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలో సాయంత్రం 05:00 గంటలకు నిర్వహించే యాదవ సంప్రదాయ వేడుక సదర్ ఉత్సవాలలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు పాల్గొనాల్సిందిగా సదర్ ఉత్సవ కమిటీ & యాదవ సంఘం సభ్యులు శాలువతో సత్కరించి,ఆహ్వాన పత్రికను అందజేసి, ఆహ్వానించారు....
ఈ సందర్భంగా,బి గద్వాల జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా నిర్వహించే సదర్ ఉత్సవాలను యాదవ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించాలని సూచించారు....
ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ కెనాన్ వెంకటేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహేంద్ర యాదవ్, భాస్కర్ యాదవ్,కౌన్సిలర్ మోహన్ యాదవ్,బీచుపల్లి యాదవ్,సోనీ వెంకటేష్,మహిమల శ్రీనివాస్,అంజి యాదవ్,కృష్ణయ్య, మహేష్, లక్ష్మీకాంత్ రెడ్డి, దేవిడ్, తిరుమలేష్, కరాటే మహేష్,మద్దిలేటి,వెంకటేష్ యాదవ్,రామ్మోహన్ యాదవ్,తిమ్మప్ప, నరసింహులు, వెంకటేష్, ప్రవీణ్,మరియు నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

నూతన చేయూత పెన్షన్ దారులకు అభినందనలు

- కొత్త పెన్షన్ దారులకు రేపే అకౌంట్లో నగదు జమ
- మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కోనా ధని కుమార్



మధిర నవంబర్ 25(సికె న్యూస్)కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో మధిర మున్సిపాలిటీలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ దారులందరికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుందని మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ కోనా ధని కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ నిధులు విడుదల చేయనున్నారని ఆయన తెలిపారు మధిర మున్సిపాలిటీ పరిధిలో చేయూత ద్వారా నూతనంగా 511 పెన్షన్ పొందిన లబ్ధిదారులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ .



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన మాగం కొండలరావు -- వరలక్ష్మి దంపతుల కుమారుని వివాహ వేడుకలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తిని వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాస్ యాదవ్, బుర్ర ముత్తయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన వధూవరులకు హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి -బాసు హనుమంతు నాయుడు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో వడ్ల శేఖర్ మరియు అరగిద్ద గ్రామంలో మద్య గోపాల్ నూతన షాప్ & గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి,వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని,ఇంటి యజమానిలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు..
ఈ కార్యక్రమంలో సర్పంచులు,పార్టీ శ్రేణులు & కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గంగారంను కరువు మండలంగా ప్రకటించాలి

ఎఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లన్న డిమాండ్



గంగారం, నవంబర్ 25 :- గంగారం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకేఎంఎస్) జిల్లా సహాయ కార్యదర్శి పుల్లన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతికూల వాతావరణ పరిస్థితులు, వర్షాల కొరత, సాగునీటి సమస్యలు తదితర కారణాలతో పంటల సాగు ఆశించిన స్థాయిలో సాగక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. పెట్టుబడుల కోసం అప్పులు చేసిన రైతులు పంటల దిగుబడులు తగ్గడంతో అప్పులు తీర్చలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారని తెలిపారు.
ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించి గంగారం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం అందించడంతో పాటు పంట రుణాల మాఫీ, సాగుకు అవసరమైన ఆర్థిక సహాయం, ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి తక్షణ చర్యలు చేపట్టాలని ఎఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లన్న విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమములో తాటి యాదగిరి ఈసం లక్ష్మయ్య తాటి పాపయ్య తాటి వెంకటేష్ తోలం ప్రసాద్ మధ్యల లక్ష్మి నర్సు
దానసరి పాపయ్య తాటి భద్రమ్మ సోలాం కృష్ణవేణి మోకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారుద

3లక్షల రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన గద్వాల ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండల పరిధిలోని చెనుగోని పల్లి గ్రామానికి చెందిన బోయ అలివేలుమ్మ ఎ/శీ బోయ శివ కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 3లక్షల రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను లిగద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మెన్ హనుమంతు, జిల్లా సర్పంచులు అధ్యక్షులు రాజశేఖర్, నాయకులు రామకృష్ణ రెడ్డి, భాస్కర్, గద్వాల తిమ్మప్ప, వీరేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వరి కోత మిషన్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో చర్చి దగ్గర కొమ్ముల ఏసన్న నూతన వరి కోత మిషన్ ప్రారంభోత్సవ ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి,యజమానికి హార్దిక శు భాకాంక్షలు తెలిపారు.....ఈ కార్యక్రమంలో సర్పంచు దేవిడ్, ఉప సర్పంచు బాసు గోపాల్,నూర్ పాషా,శ్రీరాములు,బాసు బొజ్జయ్య నాయుడు,మద్దిలేటి,పొగాకు ఈరన్న, భీమయ్య, గోవర్దన్,శేఖర్,వీరేష్,సిద్దు,తిమ్మప్ప, రాముడు మరియు తదితరులు పాల్గొన్నారు....

అగ్రిగోల్డ్ బాధితులు సరైన పత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయానికి రావాలి,

చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి

సి కే న్యూస్ చేగుంట :చేగుంట, మాసాయిపేట మండలాల పరిధిలో అగ్రిగోల్డ్ సంస్థలో డిపాజిట్లు చేసి బాధితులైన వారు తమ వద్ద ఉన్న అగ్రిగోల్డ్‌కు సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలతో మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సంప్రదించాలని చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.బాధితులు ఉదయం 10 గంటలకు మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకొని సంబంధిత పత్రాలను సమర్పించాలని సూచించారు. అగ్రిగోల్డ్ బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై కోరారు.



మహిళను వేధిస్తూ, ఆమె పేరుతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా సృష్టించి ఫోటోలు ఉంచిన నిందితుడి అరెస్ట్.

సికె.న్యూస్.ఆదిలాబాద్

నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించిన ఉట్నూర్ ఎఎస్పీ రిత్విక్ సాయి కొట్టే ఐపిఎస్.
ఫోన్‌లో మాట్లాడాలని బెదిరింపులు.. సోషల్ మీడియాలో ఫోటోలు ఉంచి వేధింపులు.
ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళను వేధిస్తూ, ఆమె పేరుతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా సృష్టించి ఫోటోలు అప్‌లోడ్ చేసిన నిందితుడిని ఇచ్చోడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపిఎస్ తెలిపారు.
నిందితుడు ప్రఫుల్ దత్తాజీ బేజవార్ ఏ బేజ్జరావర్ ప్రఫుల్ ఏ నాని (33), గత కొంతకాలంగా బాధితురాలిని ఫోన్‌లో మాట్లాడాలని బెదిరిస్తూ వేధించడమే కాకుండా, ఆమె పేరుతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా సృష్టించి ఫోటోలు ఉంచి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది.
ఈ ఘటనపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం మరియు ఇతర సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ రోజు ఉట్నూర్‌లో శ్రీ రిత్విక్ సాయి కొట్టే శ్రీ నిందితుడిని అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానంలో



హాజరుపరచగా, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.
మహిళలను వేధించడం, కులం పేరుతో అవమానించడం, సోషల్ మీడియా వేదికగా వేధింపులకు పాల్పడటం వంటి నేరాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

బీజేపీ ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు నిరసనగా నేడునవంబర్ 26న దేశవ్యాప్త రైతాంగ ఉద్యమం



నేడు 26 న ఖమ్మంలో పెవిలియన్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జరిగే ర్యాలీని జయప్రదం చేయాలి

సి కే న్యూస్ ఖమ్మం.బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను 2020 సంవత్సరంలో తీసుకొచ్చింది. దీనిని నిరసిస్తూ నవంబర్ 26న దేశవ్యాప్త రైతాంగ ఉద్యమం ప్రారంభమైంది.
నరేంద్ర మోడీ తెచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో దేశవ్యాప్తంగా 736 మంది రైతులు అమరులైనారు. ఆ అమరుల త్యాగంతో నరేంద్ర మోడీ తాను ప్రవేశపెట్టిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకున్నాడు.
రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అనేక హామీలు ఇచ్చాడు. ఆరు సంవత్సరాలు గడిచినప్పటికీ హామీలను అమలు చేయకపోగా, దొడ్డిదారిన రైతాంగ వ్యతిరేక చట్టాలను దేశ రైతాంగం మీద రుద్దుతున్నాడు.
ఈ చర్యలకు నిరసనగా మరల అదే నవంబర్ 26న దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమం మరొకసారి ఆందోళన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ ఆందోళన కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చాలో భాగస్వామ్యంగా ఉన్న అఖిల భారత ఐక్య రైతు సంఘం క్రియాశీలకంగా పాల్గొంటుంది.
రైతాంగం ఈ డిమాండ్ల సాధన కోసం ఉద్యమించాలని, రైతాంగ శ్రేయోభిలాషులు, ప్రజలు ఈ రైతాంగ ఆందోళనకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరుతున్నాం.
డిమాండ్లు:
1. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుకు 50% కలిపి మద్దతు ధరలను నిర్ణయించాలి. కనీస మద్దతు ధరలకు గ్యారెంటీ చట్టం చేయాలి.
2. విద్యుత్ ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి.
3. ఎల్ నినో ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి. ఆహార పంటలకు రూ. 50,000/-, వాణిజ్య పంటలకు రూ. లక్ష చొప్పున నష్టపరిహారం చెల్లించాలి.
4. కరువు సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. రైతాంగానికి అవసరమైన ఆరుతడి పంటలైన శనగలు, మినుములు, పెసలు తదితర విత్తనాలను ఈ రబీ సీజన్ కు విడుదల చేయాలి.
5. భారత రైతాంగానికి వ్యతిరేకంగా అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో పాటు ఇతర దేశాలతో చేసుకున్న అన్ని రకాల వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోవాలి. భారతదేశ వ్యవసాయ భూములను స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు కట్టబెట్టే చర్యలను ఉపసంహరించుకోవాలి.
6. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలి, వారి కుటుంబాలను ఆదుకోవాలి.
7. కరువు నేపథ్యంలో రైతాంగ రుణాలను రద్దు చేయాలి, కొత్త రుణాలు ఇవ్వాలి.
8. వ్యవసాయ కూలీలకు 200 రోజులు పని కల్పించాలి, రోజు కూలీ రూ. 700/- నిర్ణయించాలి.
తదితర డిమాండ్లతో 26-11-2026న ఖమ్మంలో పెవిలియన్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జరుగుతున్న ర్యాలీలో రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొనాలని, అన్ని మండల కేంద్రాల్లో నిరసన తెలియజేస్తున్న రైతాంగానికి ప్రజలు మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.
మళ్ళీ ఇది నాగేశ్వరరావు - అధ్యక్షులు
కోలేటి నాగేశ్వరరావు - కార్యదర్శి
అఖిల భారత ఐక్య రైతు సంఘం, ఖమ్మం జిల్లా కమిటీ

పట్టభద్రుల ఓటరు జాబితాలో 27,893 మంది నమోదు

ముసాయిదా జాబితా ప్రచురణ.. డిసెంబర్ 10 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు అవకాశం



సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:
మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి వనపర్తి జిల్లా పరిధిలో ముసాయిదా పట్టభద్రుల ఓటరు జాబితాను నవంబర్ 25న ప్రచురించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి తెలిపారు.
జిల్లా పరిధిలో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాలో మొత్తం 27,893 మంది పట్టభద్ర ఓటర్లు నమోదయ్యారని వెల్లడించారు. వీరిలో 17,385 మంది పురుషులు, 10,508 మంది మహిళలు ఉన్నట్లు వివరించారు.
ఓటర్ల వివరాలు:
పురుషులు: 17,385
మహిళలు: 10,508
మొత్తం: 27,893
ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయా లేదా అనే విషయాన్ని అర్హులైన పట్టభద్రులు పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. జాబితాలో పేర్లు లేకపోయినా, పేర్లు లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నా, అర్హత లేని పేర్లపై అభ్యంతరాలు ఉన్నా నిర్ణీత నమూనా దరఖాస్తుల ద్వారా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించవచ్చని తెలిపారు.
క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు: ప్రారంభ తేదీ: 25.11.2026
చివరి తేదీ: 10.12.2026
నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని, గడువు ముగిసిన తర్వాత అందిన దరఖాస్తులను ఎన్నికల నిబంధనల ప్రకారం పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు.
అర్హులైన పట్టభద్రులందరూ ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పేరు సక్రమంగా నమోదై ఉందో లేదో నిర్ధారించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.
ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణపై నిర్వహించిన సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులకు జాబితా వివరాలను తెలియజేశారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియపై వివరించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.
ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి, వనపర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పొరవి ప్రతిభ..!

- 110 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం కైవసం..
- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



పెబ్బేరు, నవంబర్ 25 (సి కే న్యూస్):జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పెబ్బేరుకు చెందిన చిన్నారి మూడవత్ పొరవి అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.
ఈ పోటీల్లో అండర్-10 బాలబాలికల విభాగంలో నిర్వహించిన 110 మీటర్ల పరుగు పందెంలో పొరవి తన వేగం, ప్రతిభను చాటుతూ ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ విజయంతో పెబ్బేరు పట్టణానికి గర్వకారణంగా నిలిచింది.
పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మూడవత్ రవీందర్ నాయక్ కుమార్తె అయిన పొరవి, ఈ నెల 30న నిజామాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొననుంది. చిన్న వయస్సులోనే క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన పొరవిని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ విజయం సాధించి మరిన్ని పతకాలు గెలుచుకోవాలని ఆకాంక్షించారు.

బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామివారి దర్శనం -- వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వాదం



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రసిద్ధ చెందిన పుణ్యక్షేత్రమైన బీచుపల్లి శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి వారిని శ్రీ బి.యస్.కేశవ్ దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం ప్రాంగణంలో జరిగిన వివాహ వేడుకల్లో శ్రీ బి.యస్. కేశవ్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు,పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

పలు వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పెద్దొడ్డి,బిజ్వారం, గ్రామాల్లో ధరూర్ మండల కేంద్రంలో మరియు అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ఎం బిఆర్, శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన వివిధ వివాహ వేడుకల్లో పాల్గొని,నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి,వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు పాటు సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు ....ఈ కార్యక్రమంలో సర్పంచులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....



ఇందిరమ్మ జీవిత బీమా.. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

- ఆపద సమయంలో ఆదుకునే ఆపన్నహస్తం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం
- అర్హులైన ప్రతి కుటుంబం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్
- కొత్తూరు మున్సిపాలిటీలో ఒకటవ వార్డు 12వ వార్డు అర్హులైన లబ్ధిదారులకు జీవిత బీమా నమోద పత్రాలు పంపిణీ



షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 25: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో కొత్తూర్ మున్సిపాలిటీ ఒకటవ వాడు 12వ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అర్హులైన లబ్ధిదారులకు జీవిత బీమా నమోదు పత్రాలు పంపిణీ చేసిన జండాగూడెం సుదర్శన్ గౌడ్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యం అని కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జండాగూడెం సుదర్శన్ గౌడ్ కొనియాడారూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు పేద ప్రజలకు చాలా ఉపయోగపడతాయని నిరుపేద కుటుంబాలకు ఐదు లక్షల బీమా రూపొందించబడిందని కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం రూ. 5 లక్షల జీవిత బీమా సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు.కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన సమయంలో ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పేద కుటుంబాలకు భద్రత కల్పించడంతో పాటు, భవిష్యత్తుపై భరోసా, ఆత్మవిశ్వాసం కల్పించేందుకు ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన వివరాలు అందించి బీమా పథకంలో నమోదు చేసుకోవాలని సూచించారు.
కుటుంబ పెద్దకు ఆపద వచ్చినా కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలవడమే ఇందిరమ్మ జీవిత బీమా పథకం లక్ష్యం. అని కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పాశం కృష్ణ సురేష్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఆస్పత్రి కోసం రోడ్డు అలైన్మెంట్ మార్చగా..



తాడేపల్లి: సి కె న్యూస్ ప్రతినిధి తిరుపతి సమీపంలోని అంజనాపురంలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన అభయ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని బుల్డోజర్లు, జేసీబీలతో నిర్దాక్షిణ్యంగా కొండను కొట్టినట్టు కొట్టేయడం హిందూ ధర్మంపై జరిగిన ప్రత్యక్ష దాడి అని వైఎస్సార్సీపీ నేతలు మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పేరుతో వందల ఏళ్ల చరిత్ర గల ఆలయాన్ని కూల్చడం కంటే రోడ్డు అలైన్‌మెంట్ మార్చుకోవచ్చు కదా అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. అదే రోడ్డులో పైన ఉన్న ఆసుపత్రి కోసం రోడ్డు అలైన్‌మెంట్ మళ్లించిన కూటమి ప్రభుత్వం, దేవాలయం విషయంలో ఎందుకు అదే విధంగా వ్యవహరించలేకపోయిందని నిలదీశారు. ప్రభుత్వ దుర్మార్గపు చర్యతో కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలు తీవ్రంగా గాయపడ్డాయని మండిపడ్డారు. దేవాలయాన్ని తొలగించే ముందు ఆగమశాస్త్ర ప్రకారం పాటించాల్సిన ధ్యానాధివాసం, జలాధివాసం వంటి సంప్రదాయాలను ఎందుకు పాటించలేదని నిలదీశారు. శాస్త్రోక్తంగా జరగాల్సిన కార్యక్రమాన్ని దౌర్జన్యపూరితంగా చేయడం అత్యంత హేయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంజనాపురంలో ఆంజనేయ స్వామి ఆలయ కూల్చివేతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలు, దేవాదాయ శాఖ తక్షణమే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని వైఎస్సార్సీపీ నేతలు డిమాండ్ చేశారు. కూల్చిన చోటే ఆలయాన్ని యథాతథంగా పునర్నిర్మించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇదే ధోరణిని కొనసాగిస్తే హిందూ భక్తులు, పీఠాధిపతులు, స్వామీజీలందరినీ కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు హెచ్చరించారు.

ఎవరెవరు ఏం మాట్లాడారంటే...

ఆలయాల విధ్వంసమే కూటమి ప్రభుత్వ విధానం:

– మల్లాది విష్ణు, మాజీ ఎమ్మెల్యే

పల్లవుల కాలం నాటి చారిత్రక నేపథ్యం ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం క్షేత్రపాలకుడు అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని 'చిన్నపాటి టెంపుల్' అంటూ టీడీపీ నేతలు, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమర్థించుకోవడం సిగ్గుచేటు. పెళ్లిళ్లు కానివారు, సంతానం లేనివారు ఎంతో భక్తిశ్రద్ధలతో కొలిచే ఆలయ గోపురాలు, ప్రాకారాలు, శిల్పాలను అరాచకంగా నేలమట్టం చేశారు. రాష్ట్రంలో అసలు దేవాదాయ శాఖ ఉందా, లేక నిద్రపోతోందా అని అడుగుతున్నాం. మా నాయకుడు వైఎస్ జగన్ గారి హయాంలో ధూపదీప నైవేద్యాల పథకం, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేల ఆలయాల నిర్మాణం జరిగితే.. కూటమి ప్రభుత్వంలో మాత్రం ఆలయాల విధ్వంసం జరుగుతోంది. గతంలో కృష్ణా పుష్కరాల పేరుతో విజయవాడలో చంద్రబాబు కూల్చేసిన ఆలయాలను మేము అధికారంలోకి వచ్చాక పునర్నిర్మించాం. ఈ ప్రభుత్వంలో దేవుడి సొమ్ముకు, భక్తుల ప్రాణాలకు, గోమాతలకు, అర్చకులకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయింది.

వరుస అపచారాలకు నిలయంగా ఆలయాలు:

వైకుంఠ ఏకాదశి నాడు తిరుపతిలో తొక్కిసలాట జరిగి భక్తులు చనిపోవడం, శ్రీకూర్మంలో తాబేళ్లు మృత్యువాత పడటం, కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట, చోరీ జరగడం, సింహాచలంలో గోడ కూలి భక్తులు చనిపోవడం, సింహాచలం, చిన్న తిరుపతిలో గోవులు మరణించడం, శ్రీశైలంలో శివభక్తులపై లాఠీఛార్జి చేయడం, కాశీనాయన ఆలయంపై బుల్డోజర్లు నడపడం, శ్రీకాళహస్తి ఆలయంలో అగ్నిప్రమాదం సంభవించడం... ఇవన్నీ ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం కాదా?

బూట్లతో ఆలయంలోకి వెళ్లి అర్చకుడిపై దాడి: ?

ఏలూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో టీడీపీకి చెందిన ట్రస్ట్ బోర్డు సభ్యుడు ఏతకోట శ్రీనివాసరావు ఏకంగా బూట్లు వేసుకుని గుడిలోకి వెళ్లి, అర్చక స్వామిపై దాడి చేశారు. దాడి చేసిన వ్యక్తిపై కంప్లైంట్ ఇవ్వొద్దని స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడి తెచ్చి రాజీ చేయించే పరిస్థితికి ఈ ప్రభుత్వం దిగజారిపోయింది. రాజకీయ అవసరాల కోసం తిరుమల లడ్డూలో జంతు కొవ్వు కలిసిందంటూ చంద్రబాబు, ఎన్డీఏ నేతలు కపట నాటకాలు ఆడారు. కానీ అక్కడ ఎలాంటి కల్తీ జరగలేదని సిట్, సీబీఐ నివేదికల ద్వారా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దేవాదాయ భూములను కట్టబెట్టేందుకు నియంత ధోరణిలో తీసుకొచ్చిన 139 జీవోను తక్షణమే విత్‌డ్రా చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

సనాతన ధర్మం అంటూ ఊగిపోయిన పవన్ ఇప్పుడేమయ్యారు?:

– వెలంపల్లి శ్రీనివాస్, మాజీ మంత్రి

కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో బుల్డోజర్ల రాజ్యం నడుస్తోంది. అధికార దర్పంతోనే దేవాలయాలను అడ్డగోలుగా కూల్చే ఘనత చంద్రబాబుకి, కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది. ఆలయాన్ని కూల్చేసి 'మేము రూ. 50 లక్షలు ఇచ్చేశాం, చేతులు దులిపేసుకుంటున్నాం' అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడటం సమంజసం కాదు. భూమన కరుణాకర్ రెడ్డి గారు అక్కడికి వెళ్లి వీడియో తీసి మీడియాకు చూపెట్టకపోతే ఈ ఘోరాలు బయటికి వచ్చేవి కాదు. పక్క రాష్ట్రంలోని ఆంజనేయ స్వామి గుడికి తిరుపతి నుంచి డబ్బులు ఇప్పించానని ఘనత చెప్పుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ఆయన అధికారంలో ఉన్న రాష్ట్రంలో వారి ఇలవేల్పు ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్దాక్షిణ్యంగా బుల్డోజర్లతో కూల్చేస్తుంటే ఎందుకు మాట్లాడట్లేదు? మొన్న తిరుపతిలో 'అన్ అపాలజెటిక్ సనాతని' అంటూ ఊగిపోయిన ఆయన, ఈ దేవాలయం కూల్చినప్పుడు ఏమైపోయారు? సింహాచలం కొండలను ప్రైవేట్ కంపెనీలు బోడిగుండ్లు చేస్తుంటే పవన్ కళ్యాణ్ గారు ఎందుకు అక్కడికి వెళ్లడం లేదు?

అధికారంలో లేనప్పుడు మాత్రమే హిందూ దేవాలయాలు, భక్తుల గురించి మాట్లాడే బీజేపీ నేతలు.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండి ఆలయాల కూల్చివేతపై ఎందుకు నోరు మెదపడం లేదు. ఓట్ల కోసం 'జై శ్రీరామ్' అనడం కాదు.. ఆంజనేయ స్వామి గుడికి నీడ లేకుండా చేస్తుంటే సమాధానం చెప్పాలి. గతంలో మా నాయకుడు జగన్ గారు విజయవాడ అమ్మవారి ఆలయానికి మాస్టర్ ప్లాన్ తెచ్చి అభివృద్ధి చేస్తే, నేడు కూటమి పాలనలో టికెట్ల రీసైక్లింగ్ దందా నడుస్తోంది. మచిలీపట్నంలో వెంకటేశ్వర స్వామి ఆస్తులను కేశినేని చిన్నికి రాసిచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు.

సర్వే చేసి మల్లన్న చెరువును కాపాడండి



- ఎండిపోయిన చెరువును పరిశీలించి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని గ్రామస్తుల విజ్ఞప్తి
- వర్షాకాలం వచ్చేలోపే చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టాలిలి
- పూడికతీత, కట్ట పటిష్టత పనులు చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలి

షాద్నగర్ నియోజకవర్గం నందిగామ సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 25 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఉన్న మల్లన్న చెరువు ప్రస్తుతం పూర్తిగా ఎండిపోయి దర్శనమిస్తోంది. ఈ ఏడాది వర్షాలు లేక చెరువులో నీరు లేకుండా పోయింది. గత వర్షాకాలంలో చెరువులో వరద నీరు నిల్వ ఉండేందుకు తగిన స్థలం లేకపోవడంతో నీరు పక్కనే ఉన్న వ్యవసాయ పొలాల్లోకి చేరి రైతులకు ఇబ్బందులు కలిగించింది. ఈ క్రమంలో చెరువు కట్టకు గండి కొట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి మల్లన్న చెరువును పూర్తిస్థాయిలో సర్వే చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. చెరువు కట్ట ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాబోయే వర్షాకాలం నాటికి పనులు పూర్తి చేసి వర్షపు నీరు వృథాగా బయటకు వెళ్లకుండా చెరువులో సమృద్ధిగా నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.మల్లన్న చెరువులో నిల్వ ఉండే నీరు పరిసర ప్రాంతాల్లోని పలు గ్రామాల బోర్లకు భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు ప్రజల తాగునీటి అవసరాలకు కూడా ఎంతగానో ఉపయోగపడుతోంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చెరువును నిర్లక్ష్యం చేయకుండా పూడికతీత పనులు చేపట్టాలని, కట్టను పటిష్టం చేయాలని, అవసరమైన మరమ్మతులు నిర్వహించి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజలకు, రైతులకు ఉపయోగపడే మల్లన్న చెరువు అభివృద్ధిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. వర్షాకాలం వచ్చేలోపే అధికారులు స్పందించి చెరువుకు మహర్దశ తీసుకొస్తారా? అన్నది వేచి చూడాలి.

పలు వివాహ, గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

నూతన వధూవరులను ఆశీర్వదించి.. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ

షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ సికె న్యూస్ ప్రతినిధి నవంబర్ 25 షాద్‌నగర్: షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వివాహ, గృహప్రవేశ వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని గృహ యజమానులకు, వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో షాద్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రెటికల్ నందీశ్వర్, చింటూ ప్రతాప్ రెడ్డి, ఈశ్వర్ రాజు, మాదారం నరసింహులు గౌడ్, సోమ్లా నాయక్, సర్పంచులు బుగ్గ కృష్ణ, దశరథ్ నాయక్, మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, ఉమా ప్రవీణ్ రెడ్డి, రవి నాయక్, గోపాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ కట్ను రవీందర్, దర్శన్, ఉపసర్పంచులు విక్రమ్ రెడ్డి, శ్రీరాములు, నాయకులు దినేష్ సాగర్, శివచారి, అన్వారీ రాజు, మహిపాల్ గౌడ్, సిటీకేబుల్ వెంకటేష్, బండ మల్లేష్, బండ శ్రీను, రమేష్ గౌడ్, శ్రీను, అనిల్, రవీందర్ నాయక్, సాయిరామ్, సాగర్, రామునాయక్, సుధీర్, మధు, శశి తదితరులు పాల్గొన్నారు.



మక్తగూడలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన



- అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ శ్రీరాములు
- అర్హులైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించడంతో గ్రామంలో హర్షం

షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 25: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలో మక్తగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలకు గ్రామ సర్పంచ్ శ్రీరాములు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గూడూరు సర్పంచ్ ఉప్పల దానంద్ గుప్తా గూడూరు మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్ మేక గూడా కోపరేట్ బ్యాంక్ చైర్మన్ అంబాటి ప్రభాకర్ వాడు సభ్యులు మత్తగూడ గ్రామ సెక్రెటరీ మహిళలు కాంగ్రెస్ నాయకులు పాండు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణాలను చేపట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తామని గ్రామ సర్పంచ్ శ్రీరాములు తెలిపారు



ఇండస్ట్రీలో చిత్రమైన చర్చ!

భక్తి సినిమాల హవా నడుస్తున్న వేళ.. టాలీవుడ్ నుంచి అనౌన్స్ అయిన మరో భారీ ప్రాజెక్ట్ 'గాడ్ ఆఫ్ వార్'. మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాపై అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా చుట్టూ అప్పట్లో జరిగిన చర్చ మాత్రం అంత ఈజీగా మర్చిపోయేది కాదు! కారణం.. ఈ సినిమాలో ప్రధానంగా కుమారస్వామి (సుబ్రహ్మణ్య స్వామి) కథను చూపించబోతున్నట్టు మేకర్స్ ప్రకటించడమే. దీంతో తమిళనాడుకు చెందిన దేవుడిని తెలుగు సినిమా ఎలా తెరకెక్కిస్తుందంటూ అప్పట్లో కొందరు కోలీవుడ్ నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కుమారస్వామి తమ తమిళ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అంటూ పెద్ద ఎత్తున చర్చకు తెరలేపారు. కట్ చేస్తే.. ఇప్పుడు అదే అంశం మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తమిళనాట తాజాగా చోటుచేసుకుంటున్న కొన్ని వివాదాస్పద పరిణామాల నేపథ్యంలో, తమ దేవుడికి సంబంధించిన అంశం చర్చకు వచ్చినప్పుడు అప్పట్లో సోషల్ మీడియాలో గట్టిగా స్పందించినవారు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారంటూ తెలుగు సినిమా అభిమానులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాదు.. 'గాడ్ ఆఫ్ వార్' అనౌన్స్‌మెంట్ సమయంలో చేసిన హడావుడిని గుర్తుచేస్తూ రివర్స్ కౌంటర్లు వేస్తున్నారు.

ఒకప్పుడు తమిళ దేవుడంటూ అభ్యంతరాలు వ్యక్తం చేసినవారు.. ఇప్పుడు అదే దేవుడి విషయంలో మరో సమస్య తెరపైకి వస్తే స్పందించకపోవడమేంటన్నది వారి వాదన. దీంతో అప్పట్లో ఒక సినిమా అనౌన్స్‌మెంట్‌తో మొదలైన చర్చ.. ఇప్పుడు మరోసారి భాషలు, అభిమానుల అభిప్రాయాలు, సోషల్ మీడియా వైఖరుల చుట్టూ తిరుగుతోంది. మొత్తానికి సినిమా సెట్స్‌పైకి వెళ్లకముందే 'గాడ్ ఆఫ్ వార్' మరోసారి నెట్టింట చర్చకు దారితీస్తోంది. మరి ఈ వివాదాలన్నింటినీ పక్కనపెడితే.. ఎన్టీఆర్, త్రివిక్రమ్ కలయికలో రాబోతున్న ఈ మైథలాజికల్ ప్రాజెక్ట్ వెండితెరపై ఎలాంటి అద్భుతాన్ని సృష్టిస్తుందో చూడాలి!

చిరంజీవికి చిరంజీవి పోటీనా?



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న భారీ సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' విడుదలపై మరోసారి ఆసక్తికరమైన చర్చ మొదలైంది. టీజర్‌లో గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్‌పై విమర్శలు రావడంతో మేకర్స్ సీజీ పనులను మెరుగుపరిచే ప్రయత్నం చేశారు. అప్పటి నుంచి సినిమా విడుదల తేదీపై రకరకాల వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. గతంలో 'విశ్వంభర'ను 2026 సంక్రాంతికి విడుదల చేయనున్నట్టు ప్రచారం జరిగింది. అయితే చిరంజీవి నటిస్తున్న మరో చిత్రం 'కాకా' కూడా సంక్రాంతి విడుదలకు సిద్ధమవుతుండటంతో మెగా అభిమానుల్లో గందరగోళం నెలకొంది. తాజాగా 'విశ్వంభర'ను కూడా సంక్రాంతి బరిలోకి తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్లు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. దీంతో ఒకే పండుగ సీజన్‌లో చిరంజీవి రెండు సినిమాలు విడుదలవుతాయా? అనే చర్చ మొదలైంది. ఈ రెండు చిత్రాల విడుదల తేదీలపై వచ్చే నెలలో స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'విశ్వంభర'లో త్రిష కథానాయికగా నటిస్తుండగా, ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నసినిమాపై మెగా అభిమానులు అధికారిక విడుదల తేదీ కోసం ఎదురు చూస్తున్నారు.

హాట్ స్టార్!



ఓటీటీకి 'ఆదర్శ కుటుంబం'

వెంకటేశ్ త్రివిక్రమ్ కాంబోలో వచ్చిన తాజా చిత్రం 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47'. ఇటీవల విడుదలైన ఈ సినిమా కుటుంబ ప్రేక్షకులను మెప్పించింది. తాజాగా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా నవంబర్ 27నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఎన్నో రోజులుగా దీని ఓటీటీ తేదీపై వార్తలు వస్తున్నప్పటికీ తాజాగా నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది.

కథేంటంటే..: చిట్టిబాబు (వెంకటేశ్) ఓ సాధారణ మధ్యతరగతి బ్యాంక్ ఉద్యోగి. భార్య స్వర్ణ (శ్రీనిధి శెట్టి) చిట్టీల వ్యాపారంలో మోసపోయి కుటుంబాన్ని అప్పులపాలు చేస్తుంది. ఇక చదువబ్బని కొడుకు సర్వ (ప్రజ్వల్).. మెకానిక్‌తో ప్రేమాయణం సాగించే కూతురు సంపూర్ణ (యువీనా) తెచ్చే తలనొప్పులు మరోవైపు. ఇలా అనేక సమస్యలతో సంసారాన్ని భారంగా నెట్టుకొస్తున్న చిట్టిబాబు జీవితాన్ని రూ.100కోట్ల లాటరీ రాత్రికి రాత్రే మార్చేస్తుంది. అంతవరకు ఓ అద్దె ఇంట్లో ఇబ్బందులు పడ్డ తన కుటుంబం ఒక్కసారిగా ఖరీదైన గెటెడ్ కమ్యూనిటీకి మారిపోతుంది. హౌస్ నెం.47 అనే విలాసవంతమైన బంగ్లాలోకి అడుగు పెడుతుంది. అయితే, అప్పుడే చిట్టిబాబు ఫ్యామిలీపై అత్యంత కిరాతకమైన బిహార్‌కు చెందిన టార్జన్ దోపిడీ ముఠా కన్నుపడటంతో కథ అనూహ్య మలుపు తిరుగుతుంది. అసలు ఆ టార్జన్ ముఠా నేపథ్యమేంటి? వాళ్లు చిట్టిబాబు కుటుంబాన్ని ఎందుకు లక్ష్యం చేసుకున్నారనేది కథ.





'భోగి' నుంచి మరో క్రేజీ అప్డేట్..

విభిన్న కథా చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న హీరో శర్వానంద్ ఇప్పుడు 'భోగి' అనే సరికొత్త కాన్సెప్ట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే సినిమాపై ఆసక్తి నెలకొనగా, తాజాగా మేకర్స్ మరో క్రేజీ అప్డేట్ అందించారు. ఇందులోని 'గంగథీమ' పాటను విడుదల చేశారు. చంద్రబోస్ సాహిత్యం అందించిన ఈ పాటను సర్వన్న ఆలపించారు. సినిమా విడుదలకు ముందు ఈ పాట ప్రేక్షకుల్లో ఎలాంటి స్పందన తెచ్చుకుంటుందో చూడాలి.

కళ్లు చెమర్చే.. చైతూ వ్యాఖ్యలు

సాధారణంగా చాలా ప్రశాంతంగా కనిపించే అక్కినేని హీరో నాగచైతన్య తాజాగా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను బయటపెట్టారు. తనకు ఏడవాలని అనిపించినా కన్నీళ్లురావని, బాధనుఎక్కువగా మనసులోనే దాచుకుంటానని చెప్పడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం 'వృష కర్మ' సినిమాతో బిజీగా ఉన్న నాగచైతన్య.. ప్రమోషన్లలో భాగంగా తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాలో ఉన్న చారిత్రక రామగిరి ఖిల్లాపై ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. కంటెంట్ క్రియేటర్ జాస్తి శ్రీనివాస్‌తో కలిసి సుమారు ఎనిమిది గంటలపాటు ట్రెక్కింగ్ చేస్తూ తన సినీ ప్రయాణం, కుటుంబ జ్ఞాపకాలు, వ్యక్తిగత జీవితం తదితర అంశాలపై మాట్లాడారు. ఈ ఇంటర్వ్యూ ప్రోమోలో ఏడుపు గురించి ఎదురైన ప్రశ్నకు సమాధానమిస్తూ.. కొన్ని సందర్భాల్లో బాగా ఏడవాలని అనిపిస్తుందని, కానీ కన్నీళ్లు బయటకురావని వెల్లడించారు. బాధను ఇతరులకు చూపించడం తనకు అంతసులభం కాదని చెప్పుకొచ్చారు. అలాగే సోషల్ మీడియా ట్రోలింగ్‌పైనా స్పందించారు. తన గురించి వచ్చే ప్రతి వార్తకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, ఈరోజు ట్రెండ్ అయిన విషయం రేపటికి మరో వార్తతో కనుమరుగవు తుందని అభిప్రాయపడ్డారు. నెగటివిటీని పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటూ ముందుకు వెళ్లడమే మంచిదని నాగచైతన్య చెప్పిన మాటలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

ఓటీటీలోకి ఉత్తరాంధ్ర సెన్సేషన్ 'గరివిడి లక్ష్మి'..

ఉత్తరాంధ్ర జానపద గాయని గరివిడి లక్ష్మి జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన బయోపిక్ 'గరివిడి లక్ష్మి' ఇప్పుడు ఓటీటీలో సందడి చేసేందుకు సిద్ధమైంది. థియేటర్లలో విడుదలైన తొలిరోజుల్లో పెద్దగా ప్రభావం చూపకపోయినా, ఉత్తరాంధ్ర ప్రాంతంలో మాత్రం ఈ సినిమా అనూహ్యమైన ఆదరణను సొంతం చేసుకుంది. వరుసగా హౌస్‌ఫుల్ షోలు పడటంతో బాక్సాఫీస్ వద్ద ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ తేదీని అమెజాన్ ప్రైమ్ వీడియో ప్రకటించింది. నవంబర్ 26నుంచి ఈ చిత్రం ఓటీటీలో అందుబాటులోకి రానుంది. తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కానుండటంతో ఐదు భాషల ప్రేక్షకులకు ఈ బయోపిక్ చేరువ కానుంది. ఈ సినిమాలో హీరోయిన్ ఆనంది గరివిడి లక్ష్మి పాత్రలో నటించారు. ఆమె నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గౌరి నాయుడు జమ్ము దర్శకత్వం వహించగా, సీనియర్ నటుడు నరేష్, రాశి, రాగ్ మయూర్, శ్రీనివాస్ అవసరాల తదితరులు కీలక పాత్రలు పోషించారు. చరణ్ అర్జున్ సంగీతం అందించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. థియేటర్లలో మిస్ అయిన ఈ ఉత్తరాంధ్ర జానపద కళాకారిణి కథను ఓటీటీలో ప్రేక్షకులు ఎలా ఆదరిస్తారో చూడాలి!